మంత్రి సీతక్కను కలిసిన ఐఎంఏ ప్రతినిధులు

సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

వరంగల్ చౌరస్తా, జనవరి 7 : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. గ్రామీణ ప్రాంత వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మేడారం జాతరలో ఐఎంఏ తమవంతు సహకారం అందించాలని సీతక్క కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అన్వర్, కార్యదర్శి డాక్టర్ బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ నరేశ్, డాక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి, అరూరి పరామర్శ

సాంబయ్యను పరామర్శిస్తున్న దయాకర్‌రావు, రమేశ్

వర్ధన్నపేట/పర్వతగిరి, జనవరి 7 : ఇల్లంద గ్రామానికి చెందిన బేతి సాంబయ్య తల్లి సుశీల ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుశీల చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఇల్లంద సర్పంచ్ సుంకరి సాంబయ్య, బీఆర్ఎస్ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, తూళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం ఎర్రబెల్లి పర్వతగిరిలో ఇటీవల రిటైర్డ్ ఉద్యోగి పాపారావు మృతి చెందగా, అతడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, నాయకులు మనోజ్‌కుమార్‌గౌడ్, పిన్నింటి అనిల్‌రావు, సునీల్‌రావు, సురేందర్‌రావు, శ్రీనివాస్, జనార్దన్‌గౌడ్ ఉన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న అతిథులు

'రెడ్డి కులస్తులు సేవా కార్యక్రమాలు చేయాలి'

మడికొండ, జనవరి 7: రెడ్డి కులస్తులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పాట్నా హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి లింగాల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, పరకాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, మామిడాల యశస్వినిరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ నిరుపేద రెడ్డి కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, జాన్సీరెడ్డి దంపతులు, సంఘం కార్యదర్శి మేరుగు హనుమారెడ్డి, కోశాధికారి చాడ సునీల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుందూరు కరుణాకర్‌రెడ్డి, ముద్దసాని పద్మనాభరెడ్డి, కాసర్ల వసుంధర, చందుపట్ల సత్యనారాయణరెడ్డి, లెక్కల రజినీకాంత్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్‌రెడ్డి, కాసర్ల జనార్దన్‌రెడ్డి, తుమ్మల తిరుమల్‌రెడ్డి, పింగిళి సంపత్‌రెడ్డి, పాటరన్ వరదా రెడ్డి, సీతారామ్‌రెడ్డి, మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ వంగాల గోపాల్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు కటంగూరు రాంగోపాల్ రెడ్డి, న్యాలకొండ భాస్కర్‌రావు, రాంరెడ్డి పాల్గొన్నారు.

కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం : ఎమ్మెల్యే రేవూరి

రితికను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

పరకాల, జనవరి 7 : కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, దీంతో చదువుతో పాటు జీవితంలో రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మయూరి గార్డెన్స్‌లో 32వ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం కొరవడుతున్నదని, ఒత్తిడి పెరుగుతున్నదన్నారు. ఆడపిల్లలకు కరాటే శిక్షణ ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో కరాటే డూ వ్యవస్థాపకుడు మాడ సంపత్‌కుమార్, కరాటే మాస్టర్లు పాపయ్య, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

jobs Apply Now!

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- ప్రజా క్షేత్రంలోకి వెళ్దాం..
- రాబోయే ఎన్నికల్లో సత్తా చాటుదాం
- బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

ఐనవోలు, జనవరి 7 : కార్యకర్తలు, నాయకులు అధైర్య పడొద్దని, తాను ఎల్ల వేళలా అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ముఖ్య కార్యకర్తలతో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తల గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని, ప్రతి ఒక్కరూ తనను సొంత మనిషిలా చూస్తూ బీఆర్ఎస్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారని గుర్తుచేశారు. ప్రజాక్షేత్రంలో గెలుపోటములు సహజమన్నారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, పోరాటాలు కొత్త కాదన్నారు. ఓటమి నుంచి తప్పిదాలు తెలుసుకొని రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, పున్నేల్ ఎంపీటీసీ అరుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకార్మికుడి మృతి

కమలాపూర్, జనవరి 7 : మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు బండి సాగర్ (30) చేపల వేట కోసం వెళ్లి చెరువులో మునిగి మృతి చెందినట్లు ఆదివారం గ్రామస్తులు తెలిపారు. సాగర్ చేపలు పట్టేందుకు శివారులోని చెరువులోకి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు చెప్పారు. అతడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

పాస్ చేయిస్తానని మోసం

సుబేదారి, జనవరి 7: హనుమకొండ చైతన్య డిగ్రీ కళాశాలలో ఇంజినీరింగ్ చదివి ఫెయిల్ అయిన బీహర్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులను పాస్ చేయిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. బీహర్‌కు చెందిన రోహిత్, నితీశ్ సీడీసీలో చదివి, ఫెయిల్ అయ్యారు. అయితే, కాలేజీలోని నాన్‌టిచింగ్ సిబ్బంది భూక్యా రాజు వారిని పాస్ చేయిస్తానని చెప్పి రూ.60 వేలు తీసుకొని మోసం చేశాడు. దీంతో బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో రాజుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత

దామెర, జనవరి 7 : మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఊరుగొండ గ్రామానికి చెందిన తక్కళ్ల కేదారేశ్వర్ డిసెంబర్ 19న హనుమకొండకు వెళ్తుండగా అతడి ఫోన్ కింద పడిపోయింది. 21న పోలీసు శాఖ సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. మొబైల్‌ను గుర్తించి కేదారేశ్వర్‌కు ఆదివారం అందజేశామని ఎస్సై తెలిపారు.

20 విద్యుత్ కనెక్షన్ల తొలగింపు

ఆత్మకూరు, జనవరి 7 : ఆత్మకూరులో 100 మంది వినియోగదారులు అక్రమంగా విద్యుత్‌ను వినియోగించడాన్ని గుర్తించినట్లు హనుమకొండ జిల్లా రూరల్ డివిజన్ ఇంజినీర్ బీ సామ్యానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు బిల్లులు చెల్లించకపోవడంతో నోటీసులు జారీ చేశామన్నారు. ఇప్పటి వరకు ఆత్మకూరులో పాత బకాయిలు చెల్లించని 20 మంది కరెంటు కనెక్షన్‌ను తొలగించామన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులు చెల్లించి, సంస్థ పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

కవితకు ఇంగ్లిష్‌లో డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, జనవరి 7 : కాకతీయ విశ్వవిద్యాలయ ఇంగ్లిష్ విభాగంలో ఎస్ కవితకు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. ఆమె 'థీమ్ ఆఫ్ డయాస్పోర్ ఇన్ ది నావల్స్ ఆఫ్ అనితరౌ బాదమి' అనే అంశంపై ప్రొఫెసర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. కవిత పింగిళి ఉమెన్స్ కాలేజీలో ఇంగ్లిష్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

జీటీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

పోచమ్మమైదాన్, జనవరి 7: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వరంగల్‌కు చెందిన ఉపాధ్యాయుడు తాళ్లపల్లి ప్రకాశ్‌ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం హైదరాబాద్‌లో ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడిగా కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా మేరోజు బ్రహ్మచారి, కోశాధికారిగా నరసింహ ఎన్నికయ్యారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్‌గా సాంబారెడ్డి

గీసుగొండ, జనవరి 7 : గీసుగొండలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్‌గా ఏనుగుల సాంబారెడ్డిని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా వేణు, చాడా సంజీవరెడ్డి, రాజు, మొగిలి, నరేందర్ ఎన్నికయ్యారు. సంక్రాంతి పండుగ రోజుల్లో స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని చైర్మన్ తెలిపారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల కంప్యూటరీకరణ

మూడు డివిజన్లకు ఒక ప్రత్యేక అధికారి

వరంగల్, జనవరి 7 : ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ సోమవారం నుంచి మొదలుకానుంది. బల్దియా అధికారులు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గ్రేటర్ పరిధిలో 66 డివిజన్ల ప్రజల నుంచి 2,86,820 దరఖాస్తులు వచ్చాయి. 400 మంది డేటా ఆపరేటర్లు డివిజన్ల వారీగా కంప్యూటరీకరణ చేస్తున్నారు. ప్రతి దరఖాస్తును గ్యారెంటీల వారీగా కంప్యూటరీకరణ చేయనున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. అలాగే, దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. ఒక్కో అధికారికి మూడు డివిజన్ల చొప్పున కేటాయించామన్నారు. కంప్యూటరీకరణ ఈ నెల 16లోగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కాగా, దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను బల్దియా కౌన్సిల్ హాల్, చైతన్య డిగ్రీ కళాశాల, వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాలలో చేపడుతున్నారు. ఆదివారం కంప్యూటరీకరణ ప్రక్రియను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు.

గుండెపోటుతో కేయూ ఉద్యోగి మృతి

- బిల్లులు చెల్లించకపోవడమే కారణమని కుటుంబసభ్యులు ఆరోపణ
- ఫ్లెక్సీలు, బోర్డులు, ప్రింటింగ్‌కు రూ.20 లక్షల బకాయిలు
- కేయూలో మృతదేహంతో ఆందోళన

కేయూలో ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, (ఇన్‌సెట్‌లో)మధుసూదన్(ఫైల్)

హనుమకొండ చౌరస్తా, జనవరి 7 : గుండెపోటుతో కేయూ ఉద్యోగి మృతిచెందాడు. కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు చేసిన పనికి బిల్లులు చెల్లించకపోవడంతో మానసికంగా మనోవేదనకు గురై మృతి చెందారని బంధువులు ఆరోపిస్తూ పరిపాలనా భవనం ఎదుట మృతదేహంతో ఆదివారం ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కేయూ హిస్టరీ, టూరిజం విభాగంలో లమ్సమ్ ఉద్యోగి కాలె మధుసూదన్(49) యూనివర్సిటీ ఐడీ కార్డులు, ఫ్లెక్సీలు, నేమ్‌ప్లేట్స్, బోర్డులు, ప్రింటింగ్‌కు సంబంధించిన రా మెటీరియల్స్ తీసుకువచ్చి ఇంటి వద్ద పనిచేస్తున్నాడు. గతంలో న్యాక్ బృందం పర్యటన సందర్భంగా న్యాక్ పర్చేసింగ్ కమిటీ చైర్మన్, ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ మంచాల సదానందం సుమారు రూ.20 లక్షల విలువైన పనులు చేయించుకున్నాడు. కానీ, బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టాడు. విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. దీంతో ఒత్తిడికి గురై మధుసూదన్ ఆదివారం గుండెనొప్పితో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేయూ జియాలజీ ప్రొఫెసర్ మల్లికార్జున్, ఇతర ప్రొఫెసర్లు హనుమకొండ పాత ఆర్టీవో ఆఫీస్ వద్ద గల మధుసూదన్ ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు నిలదీశారు. యూనివర్సిటీ అధికారులు బిల్లులు చెల్లించకపోవడం వల్లే మధుసూదన్ మృతి చెందారని ఆరోపిస్తూ మృతదేహంతో కేయూ పరిపాలనా భవనం ఎదుట నిరసన తెలిపారు. కేయూ పోలీసులు వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. అయినా వినలేదు. రేపటిలోగా డబ్బులు చెల్లిస్తామని కేయూ వీసీ రమేశ్ హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని తీసుకెళ్లారు. మృతుడికి భార్య కోమల, కొడుకు తేజ, కూతురు తేజస్విని ఉన్నారు. కాగా, మృతుడి కుటుంబానికి వెంటనే రూ.30 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు ధర్నా చేపట్టారు.

చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

25 మందికి తీవ్రగాయాలు

పగిలిన బస్సు అద్దాలు

హసన్‌పర్తి, జనవరి 7: ఆర్టీసీ బస్సు అదుపు తప్పి తాటిచెట్టును ఢీకొట్టిన ఘటన హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద ఆదివారం రాత్రి జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. కరీంనగర్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ నుంచి సిరిసిల్లకు వెళ్తున్నది. ఈ క్రమంలో రాత్రి 7.30 గంటలకు హసన్‌పర్తి చెరువు కట్ట ఎల్లమ్మతల్లి ఆలయం వద్దకు చేరుకోగానే ఆగి ఉన్న బస్సును తప్పించే క్రమంలో అదుపుతప్పి తాటిచెట్టును ఢీకొట్టింది. బస్సులో 55 మంది ప్రయాణిస్తుండగా, 25 మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అనంతరం ప్రయాణికులను వేరే బస్సులో తరలించినట్లు సీఐ వెల్లడించారు.

నేషనల్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కాశీబుగ్గ, జనవరి 7: నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఆయుర్వేద వైద్యులు) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కాశీబుగ్గలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆయుర్వేద వైద్యుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా డాక్టర్ గుండ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మైదం రాజు, కోశాధికారిగా డాక్టర్ పి.సత్యం, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.దుర్గాప్రసాద్, డాక్టర్ సీహెచ్ అరుణ్‌కుమార్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ వి.అజయ్‌కుమార్, డాక్టర్ శ్రీలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ ఇ.సురేశ్, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ టి.ఈశ్వర్, డాక్టర్ వై.మంజుల, డాక్టర్ వి.రాజు, డాక్టర్ వీరేందర్‌నాథ్, కల్చరల్ సెక్రటరీగా డాక్టర్ శివనాగయ్య, కార్యవర్గ సభ్యులుగా మరో 12 మంది ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు చైర్మన్‌గా డాక్టర్ జగదీశ్వర్‌ప్రసాద్ వ్యవహరించగా, వైద్యులు కేసీ సూర్య, టి.వేణుగోపాల్, హరిరమాదేవి, పులి సురేశ్, సాంబమూర్తి, మోహన్‌రావు, తౌటు భాస్కర్ పాల్గొన్నారు.

'ఆర్టీసీ' వనభోజనాలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 7 : కార్మికుల్లో ఐక్యత, స్నేహభావం పెంపొందించేందుకు వన భోజనాలు ఎంతగానో దోహదపడతాయని ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ అన్నారు. ఆదివారం వరంగల్-1 డిపో ఆవరణలో నిర్వహించిన వనభోజన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సిబ్బందితో మమేకం కావడం కోసం వనభోజన కార్యక్రమాన్ని డిపో ఆవరణలో ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు అన్నారు. అలాగే వరంగల్-1 డిపోలో వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపో సిబ్బందితో పాటు కార్గో, బస్‌స్టేషన్, జేఎస్‌టీసీ, సెక్యూరిటీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

నర్సంపేట డిపోలో..

నర్సంపేట : వనభోజనాలకు ఆర్టీసీ నర్సంపేట బస్ డిపో అధికారులు, కార్మికులు ఆదివారం తరలివెళ్లారు. డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులు ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, సూపరింటెండెంట్ వెంకటదాసిరెడ్డి, ఎంఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, సేఫ్టీ వార్డెన్ మహిపాల్‌రెడ్డి, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎండు గంజాయి పట్టివేత

ఐనవోలు, జనవరి 7: మండలంలోని వన మాలకనపర్తిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి 2.3కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. గ్రామంలోని కెనాల్ వద్ద భారీగా ఎండు గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. దీంతో 2 కేజీల 300 గ్రాముల ఎండు గంజాయి, ఐదు స్మార్ట్‌ఫోన్లు, 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఐనవోలు పోలీస్‌స్టేషన్ కేసు నమోదు చేసి, తదుపరి విచారణ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రజా సమస్యలపై నిరంతర పోరు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 7 : ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని, బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ప్రజల్లో నెలకొన్న సందేహాలకు సమాధానం ఇవ్వకుండానే ముగిసిందన్నారు. రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పోరాడాలన్నారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, లేకపోతే పోరాటానికి సిద్ధమన్నారు.

నేటి బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, జనవరి 7 : గ్రేటర్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్‌ను రద్దు చేసినట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్ రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు గమనించి ఫిర్యాదులు ఇచ్చేందుకు బల్దియా కార్యాలయానికి రావొద్దని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ప్రారంభం

గిర్మాజీపేట, జనవరి 7: పర్‌ఫెక్ట్ పంచ్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం వరంగల్ రాజశ్రీ గార్డెన్స్‌లో డాక్టర్ జయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజర్ ఎం రవి, చీఫ్ జడ్జి చంద్రశేఖర్, పోలీస్ అకాడమీ కరాటే కోచ్ సురేశ్, 30 మంది కరాటే మాస్టార్లు, 500 మంది విద్యార్థులు, కాసాని రవీందర్‌యాదవ్, అమర్‌చందు, వినయ్, గౌస్‌పాషా పాల్గొన్నారు.

జాతర పనులు వేగవంతం చేయాలి

రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు

ఆత్మకూరు, జనవరి 7 : అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు సూచించారు. ఆదివారం సమ్మక్క-సారలమ్మ తల్లులను ఆయన దర్శించుకున్నారు. జాతర పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ సునీత, ఈవో శేషగిరి పాల్గొన్నారు.

కేయూలో నాణ్యతలేని పాల సరఫరా

హనుమకొండ చౌరస్తా, జనవరి 7 : కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యతలేని ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని కేయూ బీఎస్ఎఫ్ అధ్యక్షుడు కల్లెపల్లి ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా యూనివర్సిటీ మహిళా వసతి గృహానికి పాల సరఫరాలో టెండర్ ప్రకారం ములుకనూరు, విజయ పాలను సరఫరా చేయాల్సి ఉండగా, వాటికి బదులుగా శ్రీజ పాలు, ముకుందా పెరుగును సరఫరా చేస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆర